RNI : APTEL/25/A0108

www.mahinewsindia.com

# మహా న్యూస్

MAHI NEWS

epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 147, ఎడిటర్ : నీలి రాముసుబ్బయ్య, పేజీలు : 8, వెల రూ. 2, /- శుక్రవారం -28 - ఆగష్టు - 2026

published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

విలేకరులు కావలెను

మహా న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహా న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898



## నేపాల్ వరదల్లో 288 మంది భారతీయులు గల్లంతు: విదేశాంగ శాఖ

తమిళనాడుకు చెందిన 21 మందిని సురక్షితంగా కాపాడిన అధికారులు

టిబెట్‌లోనూ 200 మంది భారతీయుల సహాయ అభ్యర్థన

నేపాల్ అధికారులతో భారత రాయబార కార్యాలయం సంప్రదింపులు

## భారత్ నెత్తిన చైనా 'నీటి బాంబ్'.. జాగ్రత్తగా లేకుంటే ఉత్పాతమే!



60,000 మెగావాట్ల మెడోగ్ డ్యామ్ నిర్మిస్తున్న చైనా

భూకంప ప్రాంతంలో డ్యామ్ నిర్మాణంపై ఆందోళన

డ్యామ్‌ను 'వాటర్ బాంబ్'గా నిపుణులు అభివర్ణన

నీటి విడుదలతో ఈశాన్య భారత్‌కు వరద ముప్పు

సియాంగ్‌పై భారత్ 11,000 మెగావాట్ల ప్రాజెక్టు

## మంగళగిరిలో మోడరన్ రైతు బజార్.. శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్

- రూ.18.55 కోట్ల వ్యయంతో 5.90 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణం
- అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులతో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం
- రిటైల్, హోల్ సేల్ స్టాల్స్, కోల్డ్ స్టోరేజీతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్



అమరావతి: మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరో కీలక ముందడుగు మిగతా 2 లో

## రాష్ట్రవ్యాప్త విస్తరణకు 90 రోజుల ప్రణాళిక

### జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

- ★ 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇస్తాం
- ★ ఆంధ్రప్రదేశ్‌ను ఇతర రాష్ట్రాలు అనుసరించేలా ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేయాలి
- ★ వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా అమలు: చంద్రబాబు
- ★ సంజీవని ప్రాజెక్టుపై మంత్రి సత్యకుమార్, ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలో ప్రతి కుటుంబం విద్య, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని.. ఈ వ్యయాన్ని తగ్గించేందుకే సంజీవని లాంటి కార్యక్రమాలు తీసుకొస్తున్నట్లు మిగతా 2 లో



## అనకాపల్లి పంచధారల కొండలపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం: 'నో మైనింగ్ జోన్'గా ప్రకటన

మైనింగ్ వల్ల పంచధారల కొండకు ముప్పు

వాటిల్లుతోందంటూ పెద్ద ఎత్తున అభ్యంతరాలు

పురాతన క్షేత్రమైన శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి

దేవాలయం దెబ్బతింటుందని ఆందోళన

## అమరావతి అసెంబ్లీ భవన నిర్మాణంపై ఉన్నతస్థాయి సమీక్ష

### .. అధికారులకు స్పీకర్ కీలక ఆదేశాలు

- అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలని స్పీకర్ ఆదేశం
- 265 మంది ఎమ్మెల్యేలు, 110 మంది ఎమ్మెల్సీల కోసం ఏర్పాట్లు
- నార్మన్ ఫోస్టర్ సంస్థ ప్రతినిధులతో అధికారుల భేటీ
- ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతామన్న మంత్రి మనోహర్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో శాసనసభ భవన నిర్మాణాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలోని మిగతా 2 లో



## ఏపీ, తెలంగాణ మధ్య ఉద్రిక్తత: సాగర్ గేట్లు ఎత్తేందుకు ఏపీ యత్నం.. అడ్డుకున్న తెలంగాణ అధికారులు

నాగార్జునసాగర్ కుడికాల్వ గేట్లు తెరిచేందుకు ఏపీ అధికారుల ప్రయత్నం

బోర్డు అనుమతి లేదంటూ అడ్డుకున్న తెలంగాణ ఇంజనీర్లు

విద్యుదుత్పత్తి ద్వారా 2,000 క్యూసెక్కులు విడుదల చేసిన ఏపీ

దీనికి ప్రతిగా ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసిన తెలంగాణ

## 'రాహుల్.. ఢిల్లీకి ఒక నీతి.. తెలంగాణకు మరో నీతా?'

### తెలంగాణ విద్యార్థుల సమస్యలు రేవంత్‌కు పట్టవా?

- పాలిటెక్నిక్ విద్యార్థులపై రేవంత్ సర్కారు కర్కశంగా వ్యవహరిస్తోంది
- పాలిటెక్నిక్ విద్యార్థులేమన్నా టెర్రరిస్టులా?
- రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉండడం మా దౌర్భాగ్యం



వరంగల్: పాలిటెక్నిక్ విద్యార్థులపై రేవంత్ సర్కారు కర్కశంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని మిగతా 2 లో

## పెట్టుబడులను ఆకర్షించేలా 'ఇన్వెస్ట్ తెలంగాణ'

### "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2026-ఇన్వెస్ట్ తెలంగాణ

- 'ఇన్వెస్ట్ తెలంగాణ' నిర్వహణకు వార్‌రూమ్
- సమిట్ నిర్వహణలో భాగంగా ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్‌రూమ్ ఏర్పాటు చేయాలి
- పెట్టుబడులను ఆకర్షించేలా ప్రచారం
- సీనియర్ అధికారి ఆధ్వర్యంలో వార్‌రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పర్యవేక్షించాలి



హైదరాబాద్: పెట్టుబడులను ఆకర్షించేలా 'ఇన్వెస్ట్ తెలంగాణ' నిర్వహణకు నిపుణులతో కమిటీల ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మిగతా 2 లో

## మీరాలం చెరువు అభివృద్ధి పనులను ఆకస్మికంగా పరిశీలించిన సీఎం రేవంత్

- క్రేన్‌పైకి ఎక్కి పనులను చూసిన సీఎం రేవంత్ రెడ్డి
- సస్పెన్షన్ బ్రిడ్జి పనులను క్రేన్‌పై నుంచి పర్యవేక్షించిన ముఖ్యమంత్రి
- గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్: హైదరాబాద్‌లోని మీరాలం చెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. మిగతా 2 లో




## ఓటర్ల జాబితా సవరణ: ఫేక్ డాక్యుమెంట్లపై ఎన్నికల సంఘం గట్టి హెచ్చరిక

ఓటర్ల జాబితా సవరణలో తప్పుడు పత్రాలిస్తే కఠిన చర్యలని హెచ్చరిక

తెలంగాణ ఓటర్లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి హెచ్చరిక

రాష్ట్రవ్యాప్తంగా 92 లక్షల మందికి పైగా ఓటర్లకు నోటీసులు జారీ

తప్పుడు సమాచారమిస్తే జైలు శిక్ష తప్పదని స్పష్టం

# ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి భూపేష్ సుబ్బరామిరెడ్డి

### కూటమి ప్రభుత్వం రెండేళ్ల సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించిన టీడీపీ నాయకులు



కడప జిల్లా/జమ్మలమడుగు మహి న్యూస్, ఆగస్టు 27: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు పెద్దపసుపల మోటు అంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం టీచర్స్ కాలనీలో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం పార్టీ" కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను తెలియజేస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంబాపురం రమణారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మల్లికార్జున, క్లస్టర్ బాల పుల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గురప్ప, గౌస్ పీర్, శంకర్ రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కడప కారాగారాల్లో ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల తనిఖీ

### ఖైదీల కేసులు, ఆరోగ్య పరిస్థితులపై ఆరా -- ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన










కడప, మహి న్యూస్, ఆగస్టు 27: కడప పురుషుల కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళా కారాగారంలోని ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ గురువారం సందర్శించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. రామ గోపాల్ సూచనల మేరకు ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడిన సీనియర్ సివిల్ జడ్జి వారి కేసుల వివరాలు, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఖైదీలు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జైలు పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల ప్రాధాన్యతను ఖైదీలకు వివరించారు. లీగల్ ఎయిడ్ బాక్సులను పరిశీలించారు. జైళ్లలో ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థపై అవగాహన కల్పించారు. మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఖైదీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారికి సకాలంలో మందులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు వైద్యాధికారికి తగు సూచనలు చేశారు. అదేవిధంగా లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నంబర్ 15100పై ఖైదీలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురుషుల కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళా కారాగారం సూపరింటెండెంట్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, ఖైదీలు పాల్గొన్నారు.

# వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాళీఘాట్ కాళీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కాళీమాతను ప్రార్థించిన డి.వి. శశికాంత్ రెడ్డి

కడప జిల్లా/పులివెందుల మహి న్యూస్ । ఆగష్టు 27: కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డి.వి. శశికాంత్ రెడ్డి కోల్‌కతాలోని ప్రసిద్ధ కాళీఘాట్ కాళీమాత ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శశికాంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వైఎస్ అవినాష్ రెడ్డికి అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు లభించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేసే శక్తి, సామర్థ్యాలను అమ్మవారు ప్రసాదించాలని ప్రార్థించారు. భవిష్యత్తులో అవినాష్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు, బాధ్యతలు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుతూ కాళీమాత ఆశీస్సులు తీసుకున్నారు. అవినాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక పూజల ద్వారా ఆయనకు అమ్మవారి కృప, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని శశికాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# తొండూరు బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు అవగాహన



పులివెందుల /తొండూరు మహి న్యూస్ ఆగష్టు 27: తొండూరు ఎస్ఐ శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పోలీసు సిబ్బంది సమావేశమై పలు అంశాలపై అవగాహన కల్పించారు. ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని, విద్య ప్రాముఖ్యతను గుర్తించి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, మాదకద్రవ్యాలకు 'నో' చెప్పాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112తో పాటు ఇతర ఎమర్జెన్సీ నంబర్లను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, హాస్టల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మనం ఆధునిక సమాజంలో ఉన్నామా? ప్రాచీన సమాజంలోనా



కె.జీవానందం, రాష్ట్ర కన్వీనర్, ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక

గాలివీడు:ఆగష్టు27(మహి న్యూస్) : మనం 5+ లో ఉన్నాం, చంద్రమండలంపై చంద్రయాన్ దింపాం, డిజిటల్ ఇండియా అంటున్నాం. కానీ క్రిందకు చూస్తే మన సమాజం ఇంకా ప్రాచీన శిలాయుగంలోనే ఉందనిపిస్తుంది. ఎందుకంటే మనిషిని మనిషిగా చూడని వివక్ష ఇంకా అలాగే ఉంది. ఈ దేశంలో అసమానతలు ఎలా ఉన్నాయో చూడండి 1. ఆర్థిక అసమానత ఒకవైపు అదానీ లాంటి వారి ఆదాయం రోజుకు వందల కోట్లలో పెరుగుతుంటే, అదే దేశంలో కోట్లాది వలస కూలీలు, వడ్డెరలు, రోజు కూలీలు రెండు పూటలా తిండి లేక అలమటిస్తున్నారు. ఒకడికి తిన్నది అరగక జిమ్ కు వెళితే, ఇంకొకడు తినడానికి లేక నకనకలాడుతున్నాడు. ఇదేనా అభివృద్ధి? 2. సామాజిక, రాజకీయ అసమానత: రాజ్యాంగం అందరికీ సమాన హక్కు ఇచ్చింది. కానీ 175 అసెంబ్లీ సీట్లలో డబ్బున్నోడు, అగ్రకులాల వారే 85% ఆక్రమించారు. జనాభాలో సగం ఉన్న బీసీలకు, 7 కోట్లు ఉన్న డి-నోటిఫైడ్ తెగలకు అసెంబ్లీలో 0 సీటు. రిజర్వేషన్ ఉన్న ూజ, ూ లకు కూడా నామమాత్రపు అధికారమే. రాజ్యాధికారం అనేది ఇంకా కొన్ని కుటుంబాల సొత్తుగానే ఉంది. 3. విద్య, ఉద్యోగంలో అసమానత: ఒకరి పిల్లలు లండన్ లో చదువుకుంటే, మన బిడ్డలు ప్రభుత్వ బడిలో టీచర్ లేక, బల్ల లేక నేలమీద కూర్చుంటున్నారు. ఉద్యోగాలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పేరుతో ఊడ్చేశారు. ఉన్నోడి పిల్లలకు కార్పొరేట్ ఉద్యోగం, లేనోడి పిల్లలకు మళ్ళీ అదే రాయి కొట్టే పని, భవన నిర్మాణ కూలీ పని 4. ఆత్మగౌరవంలో అసమానత: ఇదే అత్యంత ప్రమాదం. ఉన్నోడు తప్పు చేసినా గౌరవించబడుతున్నాడు. లేనోడు నిజాయితీగా బతికినా అనుమానించబడుతున్నాడు. నిన్నటి వరకు మమ్మల్ని 'నేరస్థ తెగలు' అన్నారు. నేడు 'అసమర్థులు' అంటున్నారు. ముద్ర మారింది కానీ వివక్ష అలాగే ఉంది. వీటన్నింటిని బట్టి చూస్తే నిజంగా ఈ దేశంలో వందల కులాలు లేవు. ఉన్నది రెండే కులాలు. ఒకటి - ఉన్నోడి కులం - అధికారం, సంపద, విద్య, గౌరవం అన్నీ ఉన్న కులం. రెండు - లేనోడి కులం - ఏమీ లేని, అన్నీ కోల్పోయిన కులం. అందుకే ఈ ఆధునిక యుగంలో కూడా మనం ప్రాచీన బానిస సమాజంలోనే బతుకుతున్నామనిపిస్తుంది. యజమాని మారాడు, బానిసత్వం రూపం మారింది అంతే.

### పరిష్కారం ఏమిటి?

ఈ రెండు కులాల మధ్య అంతరాన్ని పూడ్చాలంటే ఒకే ఒక మార్గం - జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో వాటా. విద్యలో, ఉద్యోగంలో, రాజకీయంలో, బడ్జెట్ లో. ఉన్నోడి నుంచి లేనోడికి అధికారాన్ని బదిలీ చేయడమే నిజమైన స్వాతంత్ర్యం. లేకపోతే మనం ఎన్ని శాటిలైట్లు పంపినా, మన సమాజం మాత్రం ఇంకా చీకటి యుగంలోనే ఉంటుంది.

# పోలింగ్ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఎస్ఐఆర్ స్పెషల్ అబ్జర్వర్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు





మదనపల్లె, ఆగస్టు 27 (మహి న్యూస్): తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా అన్నమయ్య జిల్లా ఓటర్ల జాబితాను పటిష్టంగా రూపొందించాలని జిల్లా ఎస్ఐఆర్ స్పెషల్ అబ్జర్వర్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన నిమిత్తం గురువారం మదనపల్లెకు విచ్చేసిన ఎస్ఐఆర్ స్పెషల్ అబ్జర్వర్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పట్టణంలోని జిఆర్టి హైస్కూల్, పప్పిరెడ్డిపల్లి పురపాలక ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న 16/164, 89/164, 93/164 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లోని డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాల ను పరిశీలించిన ఆయన, ఎస్ఐఆర్ ప్రక్రియలో గుర్తించిన మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు తదితర వివరాలకు సంబంధించిన ఫారాలను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధికి చెందిన ఓటర్ల వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఒకే ఇంటి నంబర్‌కు అధిక సంఖ్యలో ఓటర్లు నమోదై ఉన్నారా, ఫొటోలు లేని ఓటర్ల వివరాలు ఉన్నాయా వంటి అంశాలను పరిశీలించి, అటువంటి వివరాలను మరోసారి క్షుణ్ణంగా ధృవీకరించాలని సూచించారు. ఓటర్ల జాబితా పరిశీలనతో పాటు పోలింగ్ కేంద్రాల్లోని ఏర్పాట్లు, ఓటర్ల వివరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ నాటికి ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా జాబితాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఐ పట్టణ ఆరోగ్య కేంద్రం తనిఖీ అనంతరం మదనపల్లె త్యాగరాజు వీధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యుపిహెచ్‌సి)ను ఎస్ఐఆర్ స్పెషల్ అబ్జర్వర్ మరియు సెకండరీ హెల్త్ డైరెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో రోజువారీ ఓపీ, ఐపీ సేవలు, ల్యాబొరేటరీ పరీక్షలు, రోగుల అడ్మిషన్లు తదితర అంశాలపై వైద్య సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సిబ్బందిని ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశంపై కూడా ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, డిఎంహెచ్వో డా. శ్రీనివాసులు, డిసిహెచ్ఎస్ లక్ష్మీప్రసాద్, రెవెన్యూ అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టిన మంగళగిరి మహిళలు



మంగళగిరి, మహి న్యూస్, ఆగస్టు 27 : రాఖీ పండుగను పురస్కరించుకుని మంగళగిరికి చెందిన పలువురు మహిళలు, స్థానిక టీడీపీ మహిళా నేతలు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. గురువారం మంగళగిరి మోడరన్ రైతు బజార్ నిర్మాణ పనుల శంకుస్థాపనకు వచ్చిన మంత్రి లోకేష్‌ను కలిసి మహిళలు రాఖీలు కట్టారు. రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

# చిలకలూరిపేట రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి, మహి న్యూస్, ఆగష్టు 27 : పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఆటోను ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన వారు చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన వారిగా అధికారులు వివరించారు. తీవ్రంగా గాయపడిన వారిని గుంటూరు జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం సూచించారు.

# పరిగి మున్సిపాలిటీలో ఎస్ ఐ ఆర్ వార్డు సభలు!





వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా పై వార్డు సభలు నిర్వహించారు. పరిగి మున్సిపల్ పరిధిలోని , 12, 13, 16, 17,18 వార్డు లలో జరిగిన సభలలో పురపాలక చైర్ పర్సన్ రజిత వెంకటేష్ పాల్గొని ఓటర్ల అభ్యంతరాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఓటరు తమ ఓటును సరిచూసుకోవాలని, తప్పులు ఉంటే వెంటనే సవరించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారధి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యూబ్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ చిన్న నర్సిములు , కో-ఆప్షన్ సభ్యులు ఆనేం ఆంజనేయులు, పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, నాయకులు రాజేందర్,గణేష్ నర్సర్, అఫ్రోజ్, అబ్దుల్ అజ్గర్, తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో ఎస్ ఐ ఆర్ పై వార్డు సభ



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ ఆధ్వర్యంలో వార్డులో ప్రత్యేక వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. వార్డులో ని ప్రజలు ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సహకరించి, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సక్రమంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుండెల రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్రామిరెడ్డి, అంజి మహమ్మద్ ముస్తఫా, మహబూబ్, కాశీఫ్, ముజామిల్, నాసిర్ బి ఎల్ ఓ సమీన్నే అషు బేగం, సేవియా, తదితరులు పాల్గొన్నారు.

# పరిగి మండలంలోని పలు గ్రామాలలో ఎస్ ఐ ఆర్ పై గ్రామ సభలలో పాల్గొన్న

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రాములు. మండల పార్టీ అధ్యక్షుడు జీ వెంకట రాములు 27వ తేదీన పరిగి మండల పరిధిలోని గడిసింగాపురం నారాయణపూర్ రంగంపల్లి రూప్ ఖాన్ పేట్, పేట మాదారం తదితర గ్రామసభలలో పాల్గొని ఎస్ ఐ ఆర్ పై పూర్తి సమాచారం తెలుసుకున్నారు**





వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్):- పరిగి మండల పరిధిలోని పలు గ్రామాలలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రాములు పాల్గొన్నారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వెంకట్ రాములు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. వార్డులో ని ప్రజలు ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సహకరించి, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సక్రమంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



# రామలక్ష్మణుల ఆలయ ప్రారంభోత్సవం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి టి రామ్మోహన్ రెడ్డి!



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పూడూరు మండలం రాకంచెర్ల గ్రామంలో రామలక్ష్మణుల గుడి ప్రారంభోత్సవం మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ ఐ ఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాకంచెర్లలో ఎస్ ఐ ఆర్ గ్రామ సభ... పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి.





వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పూడూరు మండలం రాకంచెర్ల గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=)లో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ ఐ ఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ,స్థానిక నాయకులతో కలిసి ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఓటర్ల జాబితాలో తమ వివరాలను పరిశీలించుకుని,ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.